# చికెన్ షాపులపై అధికారుల నిఘా ఏదీ...?

- అనుమతులు, పరిశుభ్రతపై తనిఖీలు కరువు.. నిబంధనలు పాటిస్తున్నారా..?
- నిబంధనలు గాలికి.. అధికారుల తనిఖీలు నామమాత్రమేనా?

**ప్యాపిలి,(పెన్ పవర్):**

పట్టణంలోని చికెన్ దుకాణాల్లో నిబంధనలు పాటిస్తున్నారా? లేదా? అనే అంశంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మాంసం విక్రయించే దుకాణాలకు ఆహార భద్రత శాఖ అనుమతి, స్థానిక పంచాయతీ అనుమతులు ఉండాల్సి ఉన్నప్పటికీ అన్ని దుకాణాల్లో అవి అమలవుతున్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.దుకాణాల్లో పరిశుభ్రత, మాంసాన్ని భద్రపరిచే విధానం, తాగునీటి సౌకర్యం, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలను అధికారులు క్రమం తప్పకుండా పరిశీలించాల్సి ఉంది. ముఖ్యంగా చికెన్ వ్యర్థాలను రోడ్ల పక్కన, కాలువల్లో పడేయకుండా నిబంధనల ప్రకారం తొలగించాల్సి ఉంటుంది.అలాగే దుకాణం ప్రాంగణంలోనే కోళ్లను వధిస్తున్నారా? కోళ్లను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది.పట్టణంలోని చికెన్ దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ఆహార భద్రత అనుమతి, పంచాయతీ అనుమతి, పరిశుభ్రత ప్రమాణాలు, వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.నిబంధనలు ఉల్లంఘిస్తున్న దుకాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

త్వరలో మీ ముందుకు మరిన్ని కథనాలతో

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి। చిత్తూరు। వై.ఎస్.ఆర్. కడప

# గరుడ వారధి పై ప్రత్యేక వాహన తనిఖీలు

- హెల్మెట్ ధరించకపోతే చర్యలు అంటున్న అధికారులు
- గరుడ వారధిపై ప్రత్యేక హెల్మెట్ తనిఖీలు
- హెల్మెట్ ధరించని 450 మంది ద్విచక్ర వాహనదారులపై కేసులు నమోదు





**తిరుపతి: పెన్ పవర్, ఆగస్ట్ 25**

రోడ్డు భద్రతను పెంపొందించడంతో పాటు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించేందుకు, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకునే ఉద్దేశంతో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు గరుడ వారధిపై ప్రత్యేక హెల్మెట్ తనిఖీలు నిర్వహించారు.రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ తనిఖీల్లో హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన 450 మంది వాహనదారులపై కేసులు నమోదు చేసి, మొత్తం రూ.4,50,000 జరిమానా విధించారు.ఈ తనిఖీల్లో తిరుపతి డీఎస్పీ శ్రీ కొండయ్య, సీఐ భాస్కర్ నాయక్ మరియు వారి సిబ్బంది, రవాణా శాఖ మోటార్ వాహన తనిఖీ అధికారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, అతికా నాజ్, మోహన్ కుమార్, రమణ నాయక్, ఆంజనేయ ప్రసాద్, స్వర్ణలత పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ, మోటారు వాహనాల చట్టం, 1988లోని సెక్షన్ 129 ప్రకారం ద్విచక్ర వాహనదారులు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణమైన హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.పోలీసుల తనిఖీలకు భయపడి కాకుండా తమ ప్రాణాల రక్షణ కోసం హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో తలకు తీవ్రమైన గాయాలు కాకుండా హెల్మెట్ కీలకమైన రక్షణను అందిస్తుందని తెలిపారు.హెల్మెట్ లేకుండా వాహనం నడిపే వారిపై సెక్షన్ 194ఐ ప్రకారం చర్యలు తీసుకుంటామని, అదే ఉల్లంఘనను పునరావృతం చేసిన సందర్భంలో నిబంధనల ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్‌కు సంబంధించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి ద్విచక్ర వాహనదారుడు తనతో పాటు పిలియన్ రైడర్ కూడా హెల్మెట్ ధరించేలా చూసుకోవాలని ఆయన సూచించారు.రోడ్డు భద్రత కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని మురళీమోహన్ తెలిపారు.ట్రాఫిక్ డీఎస్పీ కొండయ్య మాట్లాడుతూ, "హెల్మెట్ జరిమానా నుంచి తప్పించుకునే సాధనం కాదు; ప్రాణాలను కాపాడే రక్షణ కవచం" అని పేర్కొన్నారు.తిరుపతి నగరంలో రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేసేందుకు పోలీసు మరియు రవాణా శాఖలు సమన్వయంతో ప్రత్యేక తనిఖీలను కొనసాగిస్తాయని అధికారులు తెలిపారు.

# ప్రజారోగ్య పరిరక్షణలో

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రాముఖ్యం

## " ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ "



**నాయుడుపేట: పెన్ పవర్, ఆగస్టు 25**



పరిసరాలతో పాటు, ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలుఎంతో ప్రాముఖ్యం అని ఎమ్మెల్యే నెలవల. విజయశ్రీ అన్నారు. ఆమె మంగళవారం నాయుడుపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పబ్లిక్ హెల్త్ వర్కర్ల మరణించిన కుటుంబాలకు చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపాలిటీలో పని చేసి మృతి చెందిన 7 మంది కుటుంబాలకు2 లక్షల చొప్పున 14 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబ సభ్యులు మనో ధైర్యం కలిగి ఉండాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి ఓటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. పరిశుభ్రత అనేది పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు బాధ్యతతో స్వచ్ఛ మున్సిపాలిటీ నిర్మాణానికి అందరు భాగస్వామ్యం ఉండాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్యం, ప్రజారోగ్యం కాపాడడంలో కీలక పాత్ర పోషించేది పబ్లిక్ హెల్త్ వర్కర్లేనని వారిని అభినందించారు. ప్రతి కుటుంబ సభ్యులు వారి ఇంటిని, పరిసరాల పరిశుభ్రతకు తడి - పొడి చేతలను వేరు చేసి చెత్త సేకరణ కార్మికులకు అందించాలని తెలియజేశారు. తడి- పొడి చెత్తలను నిల్వ చేయడానికి ప్లాస్టిక్ బకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా, పట్టణ పార్టీ అధ్యక్షులు 786 రఫీ, పార్టీ నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# నంద్యాల 1వ వార్డులో నిలిచిపోయిన

## వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

- రూ. 90 లక్షల నిధులతో మిగిలిన పనుల పునరుద్ధరణ
- త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తాగునీరు



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగష్టు 25:**

నంద్యాల పట్టణంలోని 1వ వార్డు పరిధిలో గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో 80 శాతం పూర్తయి, మిగిలిన 20 శాతం పనులు నిలిచిపోయిన తాగునీటి ఓవర్‌హెడ్ ట్యాంక్ (వాటర్ ట్యాంక్) నిర్మాణ పనులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఆయన నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో 80% పనులు పూర్తయి 20% పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని వాటిని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఐదేళ్ల హయాంలో పూర్తి చేయలేక పోయిందని అనంతరం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వార్డు ప్రజల తాగునీటి ఇబ్బందులను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిలిచిపోయిన వాటర్ ట్యాంక్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సంకల్పించడం జరిగిందని . ఇందుకోసం డీపీఎస్ మరియు ఎల్ఆర్ఎస్ నిధుల నుంచి రూ. 90 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నిధులతో ట్యాంక్ స్లాబ్ పనులు, పైప్‌లైన్ల అనుసంధానం, పెయింటింగ్ పనులు మరియు అవసరమైన ఇతర మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేసి, త్వరలోనే ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ నాణ్యతలో రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుమలత , నంద్యాల ఒకటో వార్డు టిడిపి నాయకులు గురు ప్రసాద్, ప్రసాదు (బల్లి), మధు కుమార్, గుల్లి, సుంకయ్య, బాలమదిలేటి, పెద్ద స్వామి, రాజు, కాశమ్మ, ఆరంగుల శేఖర్, లోకేష్ , లెజెండ్ శీను, ఈశ్వరయ్య, వెంకట దాస్ మరియు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, 1వ వార్డు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సర్ -2026 వినతులు, అభ్యంతరాల పరిష్కారం పై

# ఎలక్ట్రోల్ అబ్జర్వర్ ఆకస్మికతనిఖీ





**తిరుపతి: పెన్ పవర్, ఆగస్టు 25**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (స ర్ 2026) ప్రక్రియలో భాగంగా వినతులు, అభ్యంతరాల పరిష్కారంపై క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల పురోగతిని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ గంధం చంద్రుడు ఆకస్మికంగా పరిశీలించారు.మంగళవారం మధ్యాహ్నం తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో గల తిరుపతి అర్బన్ పోస్టల్ కాలనీ, పాకాల స్వర్ణ వార్డు, రేణిగుంట ఎం.పి.డి.ఓ కార్యాలయం నందు నిర్వహిస్తున్న స ర్ 2026 ప్రక్రియను తిరుపతి నగరపాలక సంస్థ కమీషనర్ ఎం. జయకృష్ణ, డి.ఆర్.ఓ నరసింహులు, తిరుపతి ఆర్ డి ఓ రాం మోహన్, శ్రీకాళహస్తి ఆర్.డి.ఓ.బాను ప్రకాష్ రెడ్డి లతో కలసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స ర్ విధుల్లో ఉన్న బి ఎల్ ఓ లు, బి ఎల్ ఎ లు, ఇతర సిబ్బంది హాజరు, కేటాయించిన విధులు, ఇప్పటివరకు పూర్తయిన పనులపై ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ సమీక్షించారు. నో-మ్యాపింగ్, అనమలీస్ కేసులను పరిశీలించి, 2002 ఓటర్ల జాబితాతో ప్రస్తుత ఓటర్ల వివరాల మ్యాపింగ్‌లో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. అవసరమైన ఆధారాలు, ధ్రువపత్రాలను సేకరించి నిబంధనల మేరకు విచారణ జరిపి రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు.స ర్ 2026పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ, ఓటర్ల వివరాల్లో తప్పులను సరిచేసుకునే విధానాన్ని వివరించాలని బి ఎల్ ఓ లు, బి ఎల్ ఎ లను ఆదేశించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు సాధ్యమైనంతవరకు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా పరిశీలించాలని, వలస వెళ్లిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించి అర్హులైన వారి ఓటు హక్కు కొనసాగేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల అధికారులు, బి ఎల్ ఓ లు, బి ఎల్ ఎ లు, స్వర్ణ గ్రామ,వార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నా

# ఓటర్ల జాబితాపై నిశిత పరిశీలన..

## పారదర్శకంగా పూర్తి చేయాలి :: ఎన్నికల పరిశీలకురాలు పి. ప్రశాంతి---



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగష్టు 25:**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఎన్నికల పరిశీలకురాలు పి. ప్రశాంతి మంగళవారం నంద్యాల నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలో ప్రక్రియను పరిశీలించారు.ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని పోలింగ్ కేంద్రం, ఎస్పీజీ మిషన్ ప్రాంగణం, ఎస్పీజీ ఉన్నత పాఠశాల తదితర కేంద్రాలను సందర్శించారు. ఓటర్ల జాబితా సవరణ పురోగతి, దరఖాస్తులు, అభ్యంతరాలు, ఓటర్ల వివరాల పరిశీలన తదితర అంశాలను పరిశీలించారు.బూత్ స్థాయి అధికారులు, పర్యవేక్షకులు నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేసి పెండింగ్ అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న, ఈ అర్ ఓ. శివ ప్రసాద్ రెడ్డి. నంద్యాల అర్బన్ తాసిల్దార్ శ్రీనివాసులు. ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు, పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆట,పాటలతో బోధన చేయండి

**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఆగస్టు 25.**



చిన్నారులకు ఆటపాటలతో, ఆలోచనత్మక బోధన చేసి వారి సమగ్ర అభివృద్ధికి బాటలు వేయాలని సిడిపివో టి.శారదా కుమారి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పురపాలక సంఘం డివిఎన్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ టీచర్లకు జరుగుతున్న జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమంలో మంగళవారం ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంఖ్య మరియు భాషా నైపుణ్యాలను విద్యార్థులకు అందించడానికి ఇష్టపడి పని చేయాలన్నారు. పిల్లలకు విద్యను అందిస్తూనే వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. బోధన అభ్యసన సామాగ్రి, కృత్యాధార బోధన ద్వారా పిల్లలు సులభంగా అర్థం చేసుకుంటారన్నారు. నేషనల్ కరికులం ఫ్రేమ్ వర్క్ ఆధారంగా పిల్లలలో ప్రశ్నించేతత్వం, నాయకత్వం, సహ పాఠ్య కార్యక్రమాలతో అభ్యసించే విధంగా బోధన చేయాలని పేర్కొన్నారు. రిసోర్స్ పర్సన్స్ అందిస్తున్న ఆటపాటలతో విషయపరిజ్ఞానం, అంగన్వాడీ టీచర్లు తయారుచేసిన బోధనా అభ్యసన సామాగ్రిని చూసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వై. రామకృష్ణయ్య, పి.వి.రత్నం, రిసోర్స్ పర్సన్స్ గండికోట సుధీర్ కుమార్, వీ రవికుమార్, పివికే ప్రసాదరావు సూపర్వైజర్లు డి.పద్మావతి, టి. నాగభూషణమ్మ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పెన్ పవర్



# త్వరలోనే టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తాం

## రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూక్



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగష్టు 25:**

నంద్యాల పట్టణంలోని ఎస్ఆర్బీసీ కాలనీలో ఉన్న టిడ్కో గృహ సముదాయాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల కల్పనను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలి ఉన్న పనులను నాణ్యతా ప్రమాణాలతో, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు మంత్రి ఫరూక్ ఆదేశించారు. అర్హులైన పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని, అన్ని హంగులతో ఇళ్ల పూర్తి చేసి అతి త్వరలోనే లబ్ధిదారులకు అందజేస్తామని మంత్రి ఫరూక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , పబ్బతి వేణు, బుగ్గ రాముడు, మరాఠీ సూరి మరియు సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో

## శ్రీ గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థికి బ్రాంజ్ మెడల్



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగష్టు 25**

విద్యార్థినిని చైతన్య లక్ష్మి అభినందించిన స్కూలు డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి శ్రీ గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి చైతన్య లక్ష్మి రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో సత్తా చాటారు. ఈ నెల 21, నుండి 23వ తేది వరకు శ్రీకాకుళంలో నిర్వహించిన తైక్వాండో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ చూపి బ్రాంచ్ మెడల్ సాధించినట్లు శ్రీ గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి తెలిపారు. విద్యార్థిని చైతన్య లక్ష్మి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో బ్రాంజ్ మెడల్ సాధించేందుకు కృషిచేసిన నంద్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాస్టర్ అబ్దుల్ మజీద్ ను ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బోధన్ తో పాటు క్రీడల్లో ఆసక్తి పెంచేలా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఇంటర్నేషనల్ స్కూల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి మరిన్ని పతకాల సాధించాలని ఆకాంక్షించారు.

# 5 లక్షల విలువైన డైమండ్ కమ్మలు 1, రూపాయలు విరాళం

శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం,"న్నవాడ క్షేత్రం, బుచ్చిరెడ్డిపాలెం మండలం, శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా శ్రావణ మాసం సందర్భంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో విశేష కానుకలు





**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఆగష్టు 25.**

శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని "న్నవాడ శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంలో అమ్మవారికి విశేష పూజలు, భక్తుల దర్శనాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ కొలన్ రాజా రెడ్డి పూజిత దంపతులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిపై తమకున్న భక్తి, విశ్వాసాలకు ప్రతీకగా సుమారు 5 లక్షలు విలువైన ఒక జత డైమండ్ కమ్మలు, రూ.1,00,000/- నగదు, సారె సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం సహాయ కమిషనర్ కార్యనిర్వహణ అధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి వ్యాపారవేత్తకు కృతజ్ఞతలు తెలియజేసి, శ్రీ స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణ మాసంలో శ్రీ స్వామి అమ్మవార్ల ను దర్శించుకుని కానుకలు సమర్పించడం విశేష పుణ్యప్రదమని భక్తులు విశ్వసిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# జనసేనలో ఆరు నెలల ముందు... ఆరు నెలల తర్వాత!

- బుచ్చి జనసేనలో పెరిగిన కదలికలు..
- సురేష్‌బాబు వర్గం మాత్రం ఎమ్మెల్యే కార్యక్రమాలకు దూరం ఎందుకు?

**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఆగష్టు 25.**

బుచ్చిరెడ్డిపాలెం: కోవూరు నియోజకవర్గ రాజకీయాల్లో జనసేన పార్టీకి గత ఆరు నెలలుగా కొత్త ఊపు కనిపిస్తోందా? ముఖ్యంగా బుచ్చిరెడ్డిపాలెం మండలంలో పార్టీ విస్తరణకు కొందరు స్థానిక నాయకులు చేస్తున్న ప్రయత్నాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. అయితే అదే సమయంలో జనసేనలో చురుగ్గా పనిచేస్తున్నట్లు చెప్పబడుతున్న చిరమణ సురేష్‌బాబు వర్గం ఎమ్మెల్యేకు సంబంధించిన అధికారిక కార్యక్రమాల్లో కనిపించకపోవడం రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు తెరలేపింది.

<u>చాపకింద నీరులా విస్తరణ</u>

చిరమణ సురేష్‌బాబు జనసేనలోకి వచ్చిన తర్వాత బుచ్చిరెడ్డిపాలెం మండలంతో పాటు కోవూరు నియోజకవర్గంలోని పలు గ్రామాలు, పట్టణ వార్డుల్లో పర్యటిస్తూ పార్టీ కార్యకలాపాలను విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు. మాజీ ఎంపీటీసీలు, మాజీ ఏఎంసీ డైరెక్టర్లు, యువతతో పాటు పలువురు స్థానిక నాయకులను జనసేన వైపు తీసుకురావడంలో ఆయన కీలకంగా వ్యవహరించారని పేర్కొంటున్నారు.ప్రజల్లో మమేకం కావడం, గడపగడపకు వెళ్లడం, స్థానిక సమస్యలను తెలుసుకోవడం వంటి కార్యక్రమాలతో తనకంటూ ఒక వర్గాన్ని ఏర్పాటు చేసుకునే దిశగా సురేష్‌బాబు సాగుతున్నారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

<u>ప్రజారాజ్యం నుంచి... వైసీపీ మీదుగా జనసేన వరకు</u>

చిరమణ సురేష్‌బాబు రాజకీయ ప్రస్థానం కూడా ఆసక్తికరంగానే ఉంది. చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ సమయంలో బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని రేబాల గ్రామంలో నెల్లూరు జిల్లాలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకుల్లో ఆయన ఒకరని అనుచరులు గుర్తుచేస్తున్నారు.ఆ తర్వాత రాజకీయంగా కొంతకాలం తెరమరుగైన ఆయన 2019లో అప్పటి వైసీపీ నాయకత్వం సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఐదేళ్లపాటు నెల్లూరు జిల్లా యువజన విభాగంలో ప్రధాన కార్యదర్శిగా, మండల యువజన అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించినట్లు ఆయన వర్గం చెబుతోంది.2024 ఎన్నికల అనంతరం కొంతకాలం రాజకీయంగా నిశ్శబ్దంగా ఉన్న సురేష్‌బాబు, 2026 ఫిబ్రవరి 23న నాగబాబు సమక్షంలో జనసేనలో చేరారు. అప్పటి నుంచి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని ఆయన అనుచరులు అంటున్నారు.

<u>అయితే ఎమ్మెల్యే కార్యక్రమాల్లో జాడేది</u>

ఇదే ఇప్పుడు అసలు ప్రశ్నగా మారింది.కోవూరు నియోజకవర్గంలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాలు వరుసగా జరుగుతున్నప్పటికీ... సురేష్‌బాబు వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు అక్కడ పెద్దగా కనిపించకపోవడం రాజకీయ చర్చకు దారితీస్తోంది.పిలుపు రావడం లేదా?పిలుపు ఉన్నా వెళ్లడం లేదా?లేక రాజకీయంగా దూరం పాటిస్తున్నారా? అసలు కారణం ఏమిటన్నది మాత్రం స్పష్టంగా తెలియడం లేదు.

పాదయాత్రతో కొత్త ప్రయోగం

ఇటీవల బుచ్చిరెడ్డిపాలెం నుంచి జొన్నవాడ వరకు మహా పాదయాత్ర నిర్వహించాలనే ఆలోచనతో సురేష్‌బాబు ముందుకు సాగుతున్నట్లు సమాచారం. అనంతరం నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులో పర్యటిస్తూ "గడపగడపకు జనసేన" కార్యక్రమాన్ని విస్తరించాలని ఆయన వర్గం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

"పల్లె పల్లెకు జనసేన.. ప్రతి పేదవాడి కష్టానికి పవన్‌కల్యాణ్ అండ" అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తున్నారని అనుచరులు చెబుతున్నారు.

<u>స్థానిక ఎన్నికలే అసలు పరీక్ష</u>

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ పరిణామాలకు మరింత ప్రాధాన్యం ఏర్పడుతోంది. ఎన్నికల సమయంలో కేవలం



సభలకు హాజరయ్యే నాయకులకంటే ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో ప్రజలతో సంబంధాలు కొనసాగించే నాయకులే పార్టీకి బలం అవుతారన్న అభిప్రాయం రాజకీయ పరిశీలకుల్లో వ్యక్తమవుతోంది.అయితే పార్టీ కార్యక్రమాల్లో స్థానిక నాయకత్వానికి ఎంత ప్రాధాన్యం ఇవ్వాలి? ఎవరి సేవలను ఎలా వినియోగించుకోవాలి? అన్నది పార్టీ నాయకత్వం తీసుకోవాల్సిన నిర్ణయమే.

ప్రస్తుతం బుచ్చిరెడ్డిపాలెం జనసేనలో వినిపిస్తున్న ప్రశ్న మాత్రం ఒక్కటే"ప్రజల్లో కనిపిస్తున్న సురేష్‌బాబు... అధికారిక కార్యక్రమాల్లో ఎందుకు కనిపించడం లేదు?"

ఈ దూరం పిలుపు లేకపోవడమా?... లేక రాజకీయ వ్యూహమా? అన్నది రాబోయే రోజుల్లో తేలాల్సి ఉంది. స్థానిక ఎన్నికల వేడి పెరిగే కొద్దీ ఈ సమీకరణాలు మరింత ఆసక్తికరంగా మారే అవకాశం ఉంది.

# ఉచిత ఇసుకను సద్వినియోగం చేసుకోవాలి : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

- నిర్మాణ రంగానికి, కార్మికులకు ప్రయోజనం కలిగేలా ఉచిత ఇసుక విధానం
- ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ట్రాక్టర్లు, కూలీల సాయంతో ఇసుక తరలింపు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలి
- 27 నుంచి బుచ్చిరెడ్డిపాళెం శాంతినగర్‌లో 'వీపీఆర్ నేత్ర' సేవలు

**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఆగష్టు 25.**

ఇప్పటి వరకు జిల్లాలో లక్షకు పైగా ఉచిత కంటి పరీక్షలు.. 65 వేలకు పైగా కళ్లజోళ్ల పంపిణీ



నిర్మాణ రంగానికి, భవన నిర్మాణ కార్మికులకు, రోజువారీ కూలీలకు ప్రయోజనం కలిగేలా ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచించారు. మంగళవారం బుచ్చిరెడ్డిపాళెంలో మీడియాతో మాట్లాడుతూ, ఇసుక సమస్యను భవన నిర్మాణ కార్మికులు, రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నవారు, రోజువారీ కూలీలు ఇప్పటికే తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న ఈ సమస్యపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి, నిబంధనలకు లోబడి ఉచితంగా ఇసుక తీసుకెళ్లే అవకాశం కల్పించారని చెప్పారు. ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే గారు కోరారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మాత్రమే ఇసుకను తరలించుకోవాలని, ఇందుకు ట్రాక్టర్లు, కూలీల సాయాన్ని మాత్రమే వినియోగించాలని సూచించారు. జేసీబీలు, టిప్పర్లు వినియోగించకూడదని, రాత్రి వేళల్లో ఇసుక తవ్వకాలు జరపకూడదని స్పష్టం చేశారు.

<u>నిబంధనలు పాటిస్తే అందరికీ ప్రయోజనం</u>

కోవూరు నియోజకవర్గంలో ఉచిత ఇసుక విధానం సజావుగా అమలయ్యేలా ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలను పాటించాలని ఎమ్మెల్యే కోరారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని తెలిపారు. అవసరమైతే సంబంధిత వ్యక్తులను అరెస్టు చేయడంతో పాటు వాహనాలను సీజ్ చేస్తారని చెప్పారు. ఉచిత ఇసుక విధానం వల్ల కార్మికులకు, నిర్మాణ రంగానికి మేలు జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

27 నుంచి బుచ్చిరెడ్డిపాళెంలో వీపీఆర్ నేత్ర

పేదల కంటి చూపును రక్షించి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో నెల్లూరు పార్లమెంట్ సభ్యుల వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన 'వీపీఆర్ నేత్ర' సేవలు ఈ నెల 27వ తేదీ నుంచి బుచ్చిరెడ్డిపాళెం శాంతినగర్‌లో ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. కోవూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఇప్పటికే 'వీపీఆర్ నేత్ర' సేవలు పూర్తయ్యాయని, 27వ తేదీ నుంచి బుచ్చిరెడ్డిపాళెం మండలంలోనూ ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. పార్టీలకు అతీతంగా ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకుని ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి అక్కడికక్కడే 'వీపీఆర్ నేత్ర' సిబ్బంది ఉచితంగా కళ్లజోళ్లు అందజేస్తారని తెలిపారు. ఇప్పటి వరకు నెల్లూరు జిల్లాలో లక్షకు పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని, 65 వేలకు పైగా కళ్లజోళ్లు అందజేశామని ఎమ్మెల్యే వివరించారు. పేదల కంటి చూపును కాపాడే ఈ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు శ్రీ శాంతినికేతన్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగష్టు 25**

విజయనగరం జిల్లాలో సెప్టెంబర్ 11 నుంచి 13 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి సబ్-జూనియర్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఉమ్మడి కర్నూలు జిల్లా జట్టు తరపున నంద్యాల క్రాంతినగర్‌లోని శ్రీ శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు.ఆగస్టు 22వ తేదీన కర్నూలు ఏ-క్యాంప్‌లోని మాంటిస్సోరి హైస్కూల్ క్రీడా మైదానంలో కర్నూలు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి ఎంపిక పోటీలు (ట్రయల్స్) నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో శ్రీ శాంతినికేతన్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు అత్యుత్తమ క్రీడా నైపుణ్యాన్ని కనబరిచి జిల్లా జట్టులో స్థానం దక్కించుకున్నారు.

ఎంపికైన విద్యార్థులు (10వ తరగతి):

బి. తరుణ్ కుమార్ రెడ్డి

ఎస్. సుదీప్ కుమార్ రెడ్డి

ఎ. బాలాదిత్య

ఎమ్. సంతోష్

ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పాఠశాల చైర్మన్ సుధాకర్ ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం ఎంతో అభినందనీయమని, విజయనగరంలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రదర్శన కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, పీఈటీలు మరియు



ఉపాధ్యాయ బృందం పాల్గొని ఎంపికైన విద్యార్థులను ఘనంగా అభినందించారు.

# కుదిరి లో రెండేళ్ల నమ్మకం,అభివృద్ధి-సంక్షేమం కార్యక్రమం

- ఇంటింటికి టిడిపి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ...

**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగష్టు 25**

తెలుగుదేశం పార్టీ అధిష్టానం ప్రవేశపెట్టే అమలు చేస్తున్న రెండేళ్ల నమ్మకం,అభివృద్ధి- సంక్షేమ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సూళ్లూరుపేట మండలంలోని కుదిరి గ్రామంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటా తెలుగుదేశం పార్టీ ప్రచారం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకున్నారు.కూటమి ప్రభుత్వం గత రెండేళ్లుగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా అని అడిగి తెలుసుకోవడంతో పాటు, గ్రామంలో నెలకొన్న సమస్యలు, ప్రజల అవసరాలపై ఆరా తీశారు.ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే



మాట్లాడుతూ ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే తమ లక్ష్యం అన్నారు.అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ హైవే సమీపంలో ఆర్టీసీ బస్సు ప్రమాదం



ఆళ్లగడ్డ పెన్ పవర్ ఆగస్టు 25

ఆళ్లగడ్డ హైవే సమీపంలోని సర్వీస్ రోడ్డుపై మంగళవారం ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పక్కకు ఒరిగింది.ఆళ్లగడ్డ నుంచి ప్రొద్దుటూరు వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురికావడంతో ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి బస్సులో చిక్కుకున్న ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న ఆరుగురికి గాయాలు వెంటనే ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని ప్రమాదానికి కారణం తెలుసుకొని కేసు నమోదు చేసుకొని పరిశీలిస్తున్నారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఎక్కడ..?? మాటలు సరే..ఆచరణ ఏదీ..??

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగష్టు 25**

.కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలంటూ నంద్యాలలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల ఆందోళన..!!
..90 రోజుల్లో బెంచ్ ఏర్పాటు చేస్తామన్న మంత్రి నారా లోకేశ్ హామీ ఏమైంది..??
..మాట ఒకటి..ప్రకటన మరొకటా..?? సర్క్యూట్ బెంచ్ ప్రచారంపై న్యాయవాదుల మండిపాటు..!!
..హామీలు అమలు చేయకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక..!!
..నంద్యాల పట్టణం..

..కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ మరోసారి తెరపైకి వచ్చింది.రాయలసీమకు న్యాయ సేవలను చేరువ చేయాలంటూ నంద్యాలలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆందోళన బాట పట్టారు.కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు కోర్టు భవనం నుంచి ర్యాలీగా బయటకు వచ్చి నిరసన తెలిపారు.కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు..!!

..నంద్యాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జీవి ప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ ప్రతాప్ రెడ్డి మరియు సీనియర్ మహిళ న్యాయవాదులు మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో రాయలసీమ హక్కుగా కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తామని నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు..!!

..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా ఇప్పటికీ కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కాకపోవడం బాధాకరమన్నారు.రాయలసీమ ప్రజలు న్యాయపరమైన సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించాలంటే కర్నూలులో హైకోర్టు బెంచ్ అత్యవసరమని పేర్కొన్నారు..!!

..ఇటీవల ఆదోని పర్యటనలో మంత్రి నారా లోకేశ్ కర్నూలులో 90 రోజుల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారని న్యాయవాదులు గుర్తుచేశారు.మంత్రి హామీతో న్యాయవర్గాల్లో ఆశలు చిగురించాయని,అయితే రోజులు గడుస్తున్నా హామీ అమలుకు సంబంధించి స్పష్టమైన కార్యాచరణ కనిపించకపోవడంపై వారు ప్రశ్నించారు..!!

..ఇదే సమయంలో మంత్రి నారా లోకేష్ ప్రకటించిన నాలుగు రోజుల తర్వాత కర్నూలులో హైకోర్టు బెంచ్ కాకుండా సర్క్యూట్ బెంచ్ ఏర్పాటు చేస్తారంటూ ఓ ప్రముఖ పత్రికలో ప్రచారం రావడం న్యాయవర్గాల్లో అయోమయానికి కారణమైందని వారు పేర్కొన్నారు.ప్రభుత్వం ఒకటి చెబుతుంటే..బయట మరో ప్రచారం ఎందుకని నిలదీశారు..!!




..“మాట ఒకటి..ప్రకటన మరొకటా..?? అని మండిపడ్డారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ మరియు న్యాయ శాఖ మంత్రి ఫరూక్ వెంటనే ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలి” అంటూ నంద్యాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జీవి ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ప్రతాప్ రెడ్డి మరియు సీనియర్ మహిళ న్యాయవాదులు డిమాండ్ చేశారు..!!

..రాయలసీమ ప్రయోజనాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని న్యాయవాదులు పేర్కొన్నారు.1937లో జరిగిన శ్రీబాగ్ ఒప్పందం నేపథ్యంలో రాయలసీమకు ఇచ్చిన హామీలను విస్మరించరాదన్నారు.కర్నూలులో హైకోర్టు ఏర్పాటు కోసం గతంలోనూ అనేక ఉద్యమాలు జరిగాయని,ఇప్పుడు హైకోర్టు బెంచ్ విషయంలోనూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు..!!

..న్యాయవాదులకు ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై ప్రభుత్వం ఇక మాటలతో కాలయాపన చేయకుండా స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు..!!

..హామీలు అమలు చేయకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని న్యాయవాదులు హెచ్చరించారు..!!

..రాయలసీమకు న్యాయం చేయాలంటే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాల్సిందేనని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు జూనియర్ న్యాయవాదులు మరియు మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు..!!

# యశోదలో ఈసీఎంఓ కేంద్రం..

## అత్యవసర వైద్య సేవలకు మరింత బలం--




**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగష్టు 25**

ప్రపంచ స్థాయి అత్యవసర వైద్య సేవల్లో భాగంగా హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో ప్రత్యేక ఈసీఎంఓ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని సూరజ్ గ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు.

తీవ్ర అనారోగ్యంతో గుండె, ఊపిరితిత్తుల పనితీరు దెబ్బతిన్న రోగులకు అత్యవసర పరిస్థితుల్లో ఈసీఎంఓ చికిత్స ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. అత్యాధునిక వైద్య పరికరాలతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో 24 గంటలూ నిపుణులైన వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

గుండె, ఊపిరితిత్తుల వైఫల్యంతో పాటు తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు, గుండెపోటు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఈసీఎంఓ సేవలు అందిస్తామని తెలిపారు. గుండె శస్త్రచికిత్సలు, అవయవ మార్పిడి, అత్యవసర చికిత్స విభాగాలతో సమన్వయంతో సేవలు అందించనున్నట్లు వెల్లడించారు.

ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా అత్యవసర వైద్య సేవలు మరింత బలోపేతం అవుతాయని, తీవ్రమైన పరిస్థితుల్లో ఉన్న రోగులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించడమే లక్ష్యమని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుమంత్ రెడ్డి, బాబయ్య మార్కెటింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల సమన్వయంతో

## సజావుగా సర్ ప్రక్రియ రోల్ అబ్జర్వర్ ఎంవీ శేషగిరిబాబు




**విజయవాడ, పెన్ పవర్, ఆగస్ట్, 25,**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా నోటీసులు జారీచేసిన ఓటర్లకు సంబంధించి విచారణ ప్రక్రియను అధికారులు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు కృషిచేస్తున్నారు. నోటీసులో పేర్కొన్న అంశాలను సంబంధిత ఓటర్లకు వివరించి, వారి వివరణను పూర్తిగా విని, అవసరమైన ఆధారాలు, పత్రాలను పరిశీలిస్తున్నారు. అలాగే క్షేత్రస్థాయి సిబ్బంది నిర్వహించిన పరిశీలన, సమర్పించిన నివేదికలను పరిగణనలోకి తీసుకుని వాస్తవాలను నిర్ధారించిన అనంతరం నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకుంటున్నారు. సోమవారం విజయవాడ తూర్పు



నియోజకవర్గంలో అయ్యప్పనగర్, మధ్య నియోజకవర్గంలో అజిత్‌సింగ్ నగర్‌లోని ఏఈఆర్‌వో కార్యాలయాల్లో ఐఏఎస్ అధికారి, రోల్ అబ్జర్వర్ ఎంవీ శేషగిరిబాబు.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంతో కలిసి పర్యటించారు. సర్ నోటీసులపై జరుగుతున్న విచారణ ప్రక్రియను పరిశీలించారు. హియరింగ్ సమయంలో నోటీసులో పేర్కొన్న అంశాలపై వారి వివరణను పూర్తిగా వింటున్న తీరును పరిశీలించారు. ఓటర్లు సంబంధిత చిరునామాలో నివసిస్తున్నారా, రికార్డుల్లో ఏవైనా పొరపాట్లు ఉన్నాయా, అవసరమైన ఆధారాలు, పత్రాలు సమర్పిస్తున్నారా, అలాగే బీఎల్‌వోలు, అధికారుల ఫీల్డ్ వెరిఫికేషన్ నివేదికలను పరిగణనలోకి తీసుకుంటున్న విధానాన్ని సమీక్షించారు. గర్భిణీలు, మంచానికే పరిమితమైన వారు, ఆరోగ్య పరిస్థితుల కారణంగా విచారణకు హాజరు కాలేని ఓటర్లు, ఇతర రాష్ట్రాలు లేదా దేశాల్లో ఉన్న ఓటర్లు తదితర కేసుల్లో సంబంధిత వ్యక్తుల వాస్తవ పరిస్థితులను నిర్ధారించేందుకు అధికారులు చేపడుతున్న చర్యల గురించి అడిగారు. అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరమే నియమనిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నందున ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రక్రియలో భాగస్వాములయ్యేలా బీఎల్‌వోలు, క్షేత్రస్థాయి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి ఓటరు ఓటు హక్కును పరిరక్షించడమే ప్రక్రియ లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని రోల్ అబ్జర్వర్ శేషగిరిబాబు స్పష్టం చేశారు. 1,90,348 నోటీసుల పంపిణీ

ఇప్పటివరకు 1,90,348 నోటీసుల పంపిణీ జరగ్గా.. వీటిలో 75,471 మందికి విచారణ నిర్వహించడం జరిగింది. 58,895 మందికి విచారణ షెడ్యూలు గడువు ముగియగా విచారణ కోసం రీషెడ్యూల్ చేయడం జరుగుతోంది. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో వెన్నెల శ్రీను, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# నేత్రదానం తో అందులకు కంటి చూపు వస్తుంది.



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగష్టు 25**

నేత్రదానం చేయడం వల్ల అందులకు చూపు వస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ పేర్కొన్నారు.కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ కే నాగరాణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా నివారణ మరియు దృష్టిలోప నివారణ నేత్రదాన జాతీయ పక్షోత్స వాల ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ ప్రారంభించారుఈరోజు నుండి సెప్టెంబర్ 8వ తరగతి వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వము నిర్వహిస్తుందినేత్రదానం గురించి విస్తృత ప్రచారం చేయడం మరియు ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంఆరోగ్యవంతులు షుగర్ ఉన్నవాళ్లు బిపి ఉన్నవాళ్లు కంటి అద్దాలు వాడుతున్న వాళు ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయవచ్చునని అధికారులు తెలిపారుఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారు కుక్క కాటుకు గురి అయిన వారు నల్ల గుడ్డు దెబ్బతినినవాళ్లు హెపటైటిస్ బి తో ఉన్నవాళ్లు నేత్రదానం చేయకూడదని తెలిపారుఒక వ్యక్తి కళ్ళను దానం చేయడం వల్ల ఇద్దరు అందులకు చూపును ఇవ్వడం సాధ్యమవుతుందని కంటికి కన్ను మీ సంకల్పం కావాలి నేత్రదానం మనందరికీ ఆదర్శంఈ కార్యక్రమంలో జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ కే నాగరాణి డాక్టర్ కె ఎస్ పి శ్రీనివాసులు డాక్టర్ యశోదర జిల్లా మాస్ మీడియా అధికారి మల్లేపల్లి పామున్న అప్తాలు మీకు ఆఫీసర్లు కిషోర్ ప్రసాద్ సత్యనారాయణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# డ్రగ్స్ వద్దు బిడ్డ.. యువత భవిష్యత్తును కాపాడుకుందాం



**గుంటూరు, పెన్ పవర్:ఆగస్ట్, 25,**

యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలనే సందేశంతో రూపొందించిన “డ్రగ్స్ వద్దు బిడ్డ” యాడ్ ఫిలిం ప్రివ్యూ కార్యక్రమం గుంటూరులో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ, యాడ్ ఫిలిం డైరెక్టర్ దిలీప్ రాజా పాల్గొన్నారు. డ్రగ్స్ విక్రయదారులపై కఠిన చర్యలు: ఎస్పీ వకుల్ జిందాల్ డైరెక్టర్ దిలీప్ రాజా సహకారంతో “డ్రగ్స్ వద్దు బిడ్డ” యాడ్ ఫిలింను రూపొందించినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. గత 10 నెలల్లో డ్రగ్స్ వినియోగానికి సంబంధించి 400 మందికి పైగా కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. డ్రగ్స్ విక్రయించే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించి జైలుకు పంపుతున్నామని తెలిపారు.డ్రగ్స్ మహమ్మారిని అరికట్టడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, పిల్లల ప్రవర్తన, అలవాట్లను తల్లిదండ్రులు నిరంతరం గమనించాలని సూచించారు. కేవలం రెండు నిమిషాల వ్యవధిలో రూపొందించిన ఈ యాడ్ ఫిలిం ద్వారా మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన



కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. మీడియా మిత్రులు యాడ్ ఫిలింను విస్తృతంగా ప్రచారం చేయాలని ఎస్పీ కోరారు.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి భాష్యం రామకృష్ణ

యువత భవిష్యత్తు బాగుండాలనే మహోన్నత ఉద్దేశంతో ఎస్పీ వకుల్ జిందాల్ ఈ యాడ్ ఫిలింను రూపొందించడం అభినందనీయమని రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ అన్నారు. డ్రగ్స్ ప్రభావం పిల్లలు, విద్యార్థులపై తీవ్రంగా ఉంటుందని తెలిపారు.

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటంతో పాటు చదువుతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని సూచించారు. ఒక్కసారి మాదకద్రవ్యాలకు బానిసైతే ఆ వ్యసనం జీవితాన్ని ఛిద్రం చేస్తుందని హెచ్చరించారు. సమాజ హితం కోసమే యాడ్ ఫిలిం: దిలీప్ రాజా తాను ఎన్నో సినిమాలు రూపొందించానని, వాటిలో కొన్ని వాణిజ్య ప్రయోజనాల కోసం తెరకెక్కించినవేనని డైరెక్టర్ దిలీప్ రాజా తెలిపారు. అయితే “డ్రగ్స్ వద్దు బిడ్డ” యాడ్ ఫిలింను మాత్రం సమాజ హితం కోసం రూపొందించినట్లు చెప్పారు.ఈ యాడ్ ఫిలిం కనీసం లక్ష మంది పిల్లలు, వారి తల్లిదండ్రులకు చేరితే తమ ప్రయత్నంవిజయవంతమైనట్లేనని అన్నారు. యాడ్ ఫిలిం రూపకల్పనకు సహకరించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కళారూపాలతో

# నైతిక విలువలు పెంపొందించాలి




**గుంటూరు, పెన్ పవర్, ఆగస్టు 25:**

సమాజంలో నానాటికీదిగజారుతున్న నైతిక విలువలను కళారూపాల ద్వారా పెంపొందించేందుకు కళాకారులు కృషి చేయాలని ఐపీటీఏ జాతీయ కార్యదర్శి గని పిలుపునిచ్చారు. కళాకారుల సమస్యల పరిష్కారం కోరుతూ మంగళవారం గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమాజంలోని రుగ్మతలను రూపుమాపేందుకు కళాకారులు కంకణబద్ధులై పనిచేయాలని, అవినీతి నీతిగా చలామణి అవుతున్న పరిస్థితులను కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని గని అన్నారు. సాంస్కృతిక రంగానికి నిర్దిష్ట విధానాలు లేకపోవడం, కళాకారులకు సరైన సంక్షేమ కార్యక్రమాలు అమలు కాకపోవడంతో వారి పరిస్థితి దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కళాకారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్ మాట్లాడుతూ కళారత్న ఉగాది పురస్కారాల ఎంపికలో పారదర్శకత, నిజాయితీ పాటించి అర్హులైన కళాకారులకు మాత్రమే అవార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో కళాక్షేత్రాలు, మండల కేంద్రాల్లో ఓపెన్ థియేటర్లు నిర్మించాలని కోరారు.జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోత్సాహం లేక అనేకమంది కళాకారులు కనుమరుగవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ తెలంగాణ తరహాలో రాష్ట్రంలో సాంస్కృతిక సారథి వ్యవస్థను ఏర్పాటు చేసి కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కళాకారులకు బస్సులు, రైళ్లలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, 50 ఏళ్లు దాటిన అర్హులైన పేద కళాకారులకు నెలకు రూ.10 వేల పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో అరసం రాష్ట్ర నాయకులు శరత్చంద్ర జ్యోతి శ్రీ, గోలి సీతారామయ్య, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు, నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, పల్నాడుప్రజానాట్యమండలి కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ, గుంటూరు జిల్లా నాయకులు కనపర్తి బెనహర్, ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి పున్నయ్య, నూతలపాటి చిన్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం కళాకారుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవకు అందజేశారు.

## అలల ఉధ్ధృతికి వెలుగులోకి వచ్చిన

# శివలింగాలు.. విగ్రహాలు

**- పొట్టి సుబ్బయ్యపాలెం తీరంలో ఆసక్తికర ఘటన.. పరిశీలనకు డిమాండ్**





**వేటపాలెం, పెన్ పవర్, ఆగస్టు 25:**
సముద్ర అలల ఉద్ధృతి తీర ప్రాంత స్వరూపాన్నే మార్చేస్తుండగా.. బాపట్ల జిల్లా వేటపాలెం మండలం పొట్టి సుబ్బయ్యపాలెం సముద్రతీరంలో శివలింగాలు, ఇతర విగ్రహాలు వెలుగులోకి రావడం ఆసక్తికరంగా మారింది. భారీ అలల కారణంగా తీరంలో ఇసుక కొట్టుకుపోవడంతో గతంలో కనిపించని విగ్రహాలు బయటపడినట్లు స్థానికులు చెబుతున్నారు.అయితే ఈ విగ్రహాలు ఎక్కడి నుంచి వచ్చాయన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది. సముద్రంలో నుంచి అలల ఉద్ధృతికి కొట్టుకొచ్చి తీరానికి చేరాయా? లేక తీర ప్రాంత భూమిలో ఇసుక పొరల కింద ఏళ్ల తరబడి ఉండి, అలల తాకిడికి ఇసుక తొలగిపోవడంతో బయటపడ్డాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఇటీవల సముద్ర అలల తీవ్రత కారణంగా పొట్టి సుబ్బయ్యపాలెం తీరంలో భారీగా ఇసుక కోతకు గురవుతోంది. ఈ క్రమంలోనే విగ్రహాలు బయటపడటంతో వాటి చారిత్రక నేపథ్యంపై స్థానికుల్లో ఆసక్తి నెలకొంది.

<u>అధికారుల పరిశీలన అవసరం</u>

విగ్రహాలను చూసేందుకు స్థానికులు ఆసక్తి చూపుతున్నప్పటికీ.. వాటి చరిత్ర, ప్రాచీనతపై ఎలాంటి నిర్ధారణకు రావడం సరికాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. సంబంధిత అధికారులు, పురావస్తు నిపుణులు తీర ప్రాంతాన్ని పరిశీలించి విగ్రహాలపై శాస్త్రీయంగా అధ్యయనం చేయాలని స్థానికులు కోరుతున్నారు.అధికారుల పరిశీలన అనంతరం ఈ శివలింగాలు, విగ్రహాలు సముద్రం నుంచి కొట్టుకొచ్చాయా? లేక ఇసుకలో దాగి ఉన్న పురాతన అవశేషాలా? అన్నది తేలే అవకాశం ఉంది.

# క్రీడల్లో ప్రతిభతో మరిన్ని విజయాలు సాధించాలి

## కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, పెన్ పవర్, ఆగస్ట్, 25,**
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 15న శ్వాస ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అభినందించారు.టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులకు కలెక్టర్ చేతుల మీదుగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సర్టిఫికెట్లు, విజేతలు, రన్నర్స్‌కు ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో ముచ్చటించిన కలెక్టర్ టోర్నమెంట్‌లో చూపిన ప్రతిభ, క్రీడాస్ఫూర్తిని ప్రశంసించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, జట్టుస్ఫూర్తి పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. క్రీడాకారులు ఇదే స్ఫూర్తితో నిరంతరం సాధన చేస్తూ, భవిష్యత్తులో నిర్వహించే మరిన్ని టోర్నమెంట్లలో పాల్గొని జిల్లాకు మరింత పేరు, ప్రతిష్ట తీసుకురావాలని ఆకాంక్షించారు.టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన శ్వాస ఫౌండేషన్ నిర్వాహకులను కూడా కలెక్టర్ అభినందించారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించే ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# తాడికొండలో ఉద్యోగ మేళా

## నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం

**ANDHRA PRADESH STATE SKILL DEVELOPMENT CORPORATION (APSSDC)**
(Department of Skills Development & Training, Govt. of Andhra Pradesh)
నైపుణ్యం

**JOB DRIVE @ TADIKONDA CONSTITUENCY - DATE: 29-08-2026**

| S.NO | Company Name | Job Role | Qualification | Work Location | Salary | Vacancies | Gender | Age Group |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Fluxtek Solutions | US IT Bench Sales Recruiter, Us IT OPT Recruiter, HR Recruiter | Any Degree, B.Tech, MBA | Chirala | Rs 12000 - 15000 | 100 | Male/ Female | 20-30 |
| 2 | Foxconn | Mobile Quality Checking | Inter/ITI/Diploma/ Any Degree | Bangalore | Rs 19500 | 20 | Male/ Female | 19-30 |
| 3 | SBI Cards-InnovSource | Branch Relationship Executive (Inside bank),Relationship Executive (Open Market),Team Leader,Telecallers, Relationship Manager, Business Development Manager | Inter/Any Degree | Guntur, Mangalagiri, Tenali, Vijayawada. | Rs 18000-35000/PM | 20 | Male/ Female | 20-35 |
| 4 | Koppuravuri Associates / Zepto | Supervisor, Clerk, Picker, Packer, Scanner | SSC, Inter & Above | Guntur, Vijayawada, Hyderabad | Rs 15000-25000 CTC/Pm | 40 | Male | 19-30 |
| 5 | CII-MCC (TATA Electronics) | Assembling Operators, Quality Control | Inter, ITI, Diploma, Any Degree, B.Tech | Hosur, Bangalore | Rs 16000 CTC/Pm + Food and Accommodation free & 5 Days working, Rs 18000 CTC/Pm & 5 Days working | 150 | Female | 19-26 |
| 6 | Tafee Tractors - SM Staffing & Hr Solutions | Operator, Assembly Operator | Diploma, ITI | Doddballapura, Bangalore | Rs 19000- 21000 | 50 | Male/ Female | 18-29 |
| 7 | ATHER - SM Staffing & Hr Solutions | Operator | SSC, Inter, ITI, Diploma, Degree | Hosur, Tamilnadu | Rs 16000-21000/PM | 100 | Male/ Female | 18-29 |
| 8 | I-Phone Manufacturing | Mobile Quality Checking | Inter, Diploma, Any Degree | Bangalore | Rs 19500 | 20 | Female | 19-30 |
| 9 | KapStone Services Ltd (ITC/Rane/D.Mart/Zepto/ Nicomac | Machine Operator, Mechanical Maintenance, Electrical Maintenance, Pickers,Packers,Van Delivery Boys,Sales Executives,Auto Drivers | SSC,ITI, Inter, Diploma, Any Degree | Guntur, Edlapadu, Dasaripalem, Etukuru By pass, Hyderabad | Rs 12000-25000/Pm | 50 | Male/ Female | 18-35 |
| 10 | LMS Corporate Services PVT, LTD. | Machine Operator,Junior Assistant | SSC, Inter, Diploma, Degree, Any Graduate | Hosur | Rs 19175 | 100 | Male/ Female | 18-35 |

**For Details Contact:** ALLURI VENKAT (+91 9505719172)
**Venue:** Tadikonda MPDO Office, Tadikonda, Guntur District
Registration Link:https://tinyurl.com/jobmela-naipunyam
Command Control : 998853335,8712655686,8790118349,8790117279
https://naipunyam.ap.gov.in/ AP State Skill Development AP_Skill 9988853335

**గుంటూరు, పెన్ పవర్, ఆగస్టు 25:**
నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తాడికొండలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు. ఈ నెల 29వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తాడికొండ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో ఈ ఉద్యోగ మేళా జరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ ఉద్యోగ మేళాలో పలు ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, డిప్లొమా తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు హాజరు కావచ్చని తెలిపారు.అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హతల ధ్రువపత్రాలు, ఆధార్ తదితర అవసరమైన పత్రాలతో ఉద్యోగ మేళాకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం ఆలూరు శివరాజ్ 9505719172 నంబర్‌లో సంప్రదించవచ్చు.ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారులు కోరారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు పిఎం - రాహత్ పై అవగాహన

**పర్చూరు, పెన్ పవర్,ఆగస్టు 25:**
రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం - రాహత్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. మంగళవారం ఉదయం ఉప్పుటూరు పంచాయతీ కార్యాలయం వద్ద ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం అందించడమే పిఎం - రాహత్ పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి ఎలాంటి పోలీసు విచారణలు, లీగల్ ఫార్మాలిటీలతో సంబంధం లేకుండా తక్షణమే ఉచిత ప్రథమ చికిత్స, అత్యవసర వైద్యం అందించవచ్చని తెలిపారు. గరిష్టంగా రూ.1.50 లక్షల వరకు, ప్రమాదం జరిగిన తేదీ నుంచి 7 రోజుల వరకు అత్యవసర చికిత్స ఉచితంగా అందుతుందని వివరించారు.ఈ సదుపాయం ఎంపానెల్డ్ ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు నెట్‌వర్క్‌లోని ప్రైవేట్ ఆసుపత్రుల్లోనూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో ప్రజలు మానవత్వంతో స్పందించి బాధితులను ఆదుకోవాలని సూచించారు.ప్రమాదం జరిగిన వెంటనే 108 అత్యవసర అంబులెన్స్ సేవలు, 112 జాతీయ అత్యవసర సహాయ కేంద్రానికి సమాచారం అందించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రమాదం జరిగిన తర్వాత తొలి గంటను 'గోల్డెన్ అవర్'గా పరిగణిస్తారని, ఈ సమయంలో అందించే తక్షణ వైద్యం బాధితుల ప్రాణాలను కాపాడటంలో కీలకమని పేర్కొన్నారు.అదేవిధంగా రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే సాధారణ ప్రజలను పోలీసు లేదా న్యాయపరమైన ఇబ్బందులకు గురిచేయరని తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలతో కలిసి పిఎం - రాహత్ పథకానికి సంబంధించిన



కరపత్రాలను విడుదల చేసి ప్రజలకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాలేరు సుబ్బయ్య, షేక్ బాజీ, హుస్సేన్, వైద్యశాల రోగులు, స్వచ్ఛంద సేవకురాలు కే. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో మహర్దశ తీసుకొస్తాం మహిళా విద్యకు ప్రభుత్వం ప్రోత్సాహం ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, పెన్ పవర్, ఆగస్ట్, 25,**
కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఐదేళ్ల కాలంలో గుంటూరు ప్రభుత్వ మహిళా కాలేజీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, కాలేజీకి మహర్దశ తీసుకొచ్చే బాధ్యత తనదేనని తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మంగళవారం స్థానిక మహిళా ఇంటర్ కళాశాలలో గ్రౌండ్ లెవలింగ్, ఇంటర్నల్ డ్రెయిన్ల నిర్మాణానికి రూ.31 లక్షలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన మహిళా కళాశాలను అభివృద్ధి చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ మహిళా కళాశాలకు మహర్దశ తీసుకొచ్చేందుకు సహకారం అందించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, కలెక్టర్ సాయికాంత్ వర్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడమే కాకుండా విద్యారంగంలో ఉన్నతంగా ఎదిగేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ మహిళా కళాశాల ప్రాంగణంలో అన్ని విభాగాలను బలోపేతం చేస్తామన్నారు. ప్రపంచ దేశాలు మన వైపు చూడాలంటే విద్య ద్వారానే సాధ్యమని చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం జవాబుదారీతనంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ మహిళా కళాశాలలో అధ్యాపకులు నిబద్ధతతో పని చేస్తారని, ఇలాంటి గురువుల మార్గంలో విద్యార్థులు నడిచి కెరీర్ ను మలుచుకోవాలని సూచించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల విద్యా సామర్థ్యాలు పెంచేందుకు తగిన చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గుంటూరు మహిళా కాలేజీలో విద్యనభ్యసించిన విద్యార్థినులు ఎన్నో విజయాలు సాధించారని, వారిని స్ఫూర్తిగా



తీసుకోవాలని సూచించారు. ఇంటర్ లో చేరే టర్మీడియట్‌లో చేరే విద్యార్థినులకు 'తల్లికి వందనం' పథకం ద్వారా ప్రోత్సాహం అందిస్తున్నామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, కూటమి నాయకులు పోతురాజు సమత, కొనకళ్ల సత్యం, చంద్ర, మండవ శ్రీనివాస్, శనక్కాయల రాజకుమారి, టీ పద్మావతి, వలి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ తెలుగుదేశంతో ప్రభుత్వ విజయాలు..

## పథకాలపై ప్రజల్లో చైతన్యం : ప్రత్తిపాటి

**- విభిన్న కార్యక్రమాన్ని రూపొందించడం ద్వారా, చంద్రబాబు, లోకేశ్ లు ప్రజా ప్రతినిధుల్ని, పార్టీశ్రేణుల్ని ప్రజలకు చేరువ చేశారు**
**- కూటమి ప్రభుత్వ తిరుగులేని విజయాలు.. సంక్షేమ పథకాల్ని ప్రజలు గుర్తించాలి**
**- పట్టణంలోని 12, 17, 18, 25 వ వార్డుల ప్రజలతో మమేకమైన ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 25 :**
ప్రజా ప్రతినిధులు ప్రజల్ని నేరుగా కలిసి, వారి ఆలోచనలు, అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకునేలా టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత, మంత్రి నారాలోకేశ్ లు ప్రవేశపెట్టిన గొప్ప కార్యక్రమమే ఇంటింటికీ తెలుగుదేశమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంతో ప్రభుత్వ విజయాలు.. పథకాలపై ప్రజల్లో మంచి అవగాహన, చైతన్యం ఏర్పడ్డాయన్నారుఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా మంగళవారం ఆయన పట్టణంలోని 12, 17, 18, 25 వార్డుల్లో పర్యటించారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనా విజయాలు.. సాధించిన అభివృద్ధిని ప్రత్తిపాటి స్వయంగా ప్రజలకు వివరించారు. ప్రభుత్వ ప్రచార కరపత్రాలను ప్రజలకు అందించిన ప్రత్తిపాటి.. ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని అధికారుల్ని ఆదేశించారు.



పట్టణాభివృద్ధిలో రాజీలేదని, మౌలిక వసతుల కల్పన. సమస్యల పరిష్కారంలో అధికారులు చురుగ్గా వ్యవహరించాలని ప్రత్తిపాటి మరోసారి స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాటి ఆయా వార్డుల్లో ప్రజలను, పార్టీ శ్రేణుల్ని ఉద్దేశించి మాట్లాడారు. ఇంటింటికీ తెలుగుదేశంతో చంద్రబాబు మరో ఘనత సాధించారు.ఇంటింటికీ తెలుగుదేశం ద్వారా ప్రజా నాయకుడు చంద్రబాబు మరో ఘనత సాధించారని, ప్రజలతో తనకున్న సత్సంబంధాలు, తనపై వారికున్న నమ్మకాన్ని మరింత మెరుగుపరుచుకొని గొప్ప విజయం సాధించారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా పాలనా వ్యవస్థల్ని సామాన్యులకు దగ్గర చేయడంలో చంద్రబాబు ఎప్పుడూ విభిన్నంగానే వ్యవహరిస్తారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. గతంలో ఆయన ప్రవేశపెట్టిన జన్మభూమి, ప్రజలవద్దకు పాలన కార్యక్రమాలూ ప్రజల మనసులు గెలిచాయన్నారు. కూటమి ప్రభుత్వ తిరుగులేని సంక్షేమ పథకాలు.. రెండేళ్లలో సాధించిన విజయాల్ని ప్రజలు గుర్తించాలని, స్థానిక ఎన్నికల్లో అధికారపార్టీ అభ్యర్థుల్ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి కోరారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాలు, ఎన్నికల్లో శ్రీగెలుపు కోసం ప్రజల్ని, రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్న వైసీపీ నేతలకు సరైన సమాధానం చెప్పాలని ప్రత్తిపాటి పట్టణవాసులకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు సయ్యద్ వహాబ్, పిల్లి లెనిన్, గెరా రాము, షేక్ మౌలాలి, వడ్డీని చంద్రశేఖర్, గట్టుపల్లి మాణిక్యాలరావు, అరెకట్ల కోటేశ్వరరావు, షేక్ కరిముల్లా, కొండా శ్రీను, మచ్చా వెంకటేశ్వర్లు, నక్క నరసింహారావు, అన్నలదాసు నాగబాబు, మాధవ సింగ్, పూర్ణ సింగ్, రవి, అనిత భాయి, వనిత భాయి, బాలాజీ సింగ్, ఉదయ్ శంకర్ సింగ్, టీడీపీ నాయకులు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చీరాలలో 11 కిలోల గంజాయి పట్టివేత

## చెన్నైకి చెందిన ఇద్దరు యువకుల అరెస్ట్

**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 25:**
రైలు మార్గంలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులను చీరాల వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి, వారి నుంచి 11 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై చేపట్టిన ప్రత్యేక చర్యల్లో భాగంగా ఈ పట్టివేత జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడులోని చెన్నైకి చెందిన బాల శ్యాంప్రసాద్ (19), అరవిందన్ శంకర్ (18) మరో వ్యక్తితో కలిసి పార్వతీపురంలో గంజాయిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. అనంతరం దానిని చెన్నైకి తరలించేందుకు రైలులో ప్రయాణిస్తుండగా బాపట్లచీరాల మధ్య పోలీసులు రైలు తనిఖీలు చేపట్టడాన్ని గమనించి, పట్టుబడతామనే భయంతో ఈ నెల 24వ తేదీ రాత్రి చీరాల రైల్వేస్టేషన్‌లో దిగిపోయినట్లు పేర్కొన్నారు.నిందితుల కదలికలపై పక్కా సమాచారం అందడంతో చీరాల ఎస్పీడీవో సూచనల మేరకు వన్‌టౌన్ ఎస్ఐ హారిక ఆధ్వర్యంలోని పోలీసు బృందం దండుబాట రోడ్డు టీ జంక్షన్ వద్ద నిఘా ఏర్పాటు చేసింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద 11 కిలోల గంజాయి లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై చీరాల వన్‌టౌన్ పోలీసులు క్రైం నెం.169/2025 కింద ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు.




వన్‌టౌన్ సీఐ జి. సోమశేఖర్ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతోంది.గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

# హిందూ శ్మశాన వాటిక అభివృద్ధికి సహకరించండి: బొడ్డు వేణు గోపాలరావు పిలుపు





**పెడన, పెన్ పవర్, ఆగస్టు 25**
పెడన హిందూ శ్మశాన వాటిక అభివృద్ధికి రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అందిస్తున్న సహకారం అభినందనీయమని హిందూ శ్మశాన వాటిక అభివృద్ధి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శ్మశాన వాటిక పరిరక్షణ, అభివృద్ధి కోసం ఆయన నిరంతరం ముందుండి పనిచేస్తూ కమిటీకి నైతికంగా, సామాజికంగా అండగా నిలిచారని తెలిపారు.పెడన హిందూ శ్మశాన వాటిక అభివృద్ధి కోసం హడ్కో సంస్థ ద్వారా రూ.1.80 కోట్ల జూ= నిధులు మంజూరైన సందర్భంగా మంగళవారం స్థానిక దేవాంగ కళ్యాణ మండపంలో కమిటీ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల బొడ్డు వేణుగోపాలరావు చూపుతున్న చొరవ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆయనకున్న నిబద్ధత ప్రశంసనీయమన్నారు.శ్మశాన వాటికలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు గతంలోనే పరిశుభ్రత, పరిరక్షణ చర్యలకు శ్రీకారం చుట్టామని, ఈ క్రమంలో పలువురు ప్రముఖుల సహకారం లభించిందన్నారు. బొడ్డు వేణుగోపాలరావు కూడా కమిటీ కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తూ అభివృద్ధి పనులు ముందుకు సాగేందుకు తన వంతు సహకారం అందించారని పేర్కొన్నారు.ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ సహకారంతో హడ్కో నుంచి జూ= నిధులు మంజూరు కావడం పెడన ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరడానికి దోహదపడిందన్నారు. ఈ నెల 27న శ్మశాన వాటిక ప్రహరీగోడ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, కమిటీ సభ్యులు బొడ్డు దీక్షానందుడు,వాసా సాంబశివరావు, ఊటుకూరి ప్రకాశరావు,పిచ్చుక కోటేశ్వరరావు,వార్త పైడేశ్వరావు, కమ్మగంటి వెంకటేశ్వరావు తమ్మా భీమయ్య,చందన నారాయణరావు,బళ్ల ప్రసాద్,యక్కల శ్యామలయ్య,తోట పైడేశ్వరావు,భార్గవ్, దుర్గా నాగేశ్వరావు, కోసనం లోకనాథం, హేమానంద్ తదితరులు పాల్గొన్నారు